


రయ్.. రన్

నక్లెస్ రోడ్డులో శనివారం జరిగిన రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు



హైదరాబాద్ వార్త

# జిరాక్స్ కౌన్సిలర్ జిమ్మిక్కులు

**భార్య పదవిని అడ్డుపెట్టుకొని ఇష్టారాజ్యం**
**పంటకాలువ, గొలుసుకట్టు కాలువలు**
**కనుమరుగుకు కార్యరూపుడు**
**అనుమతుల మాటున అనేక అక్రమాలు**
**చర్యలు చేపట్టదంటూ అధికారులకు హుకుం**

దుండిగల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: మేడిపండు చూడు మేలిమై ఉండూ..పొట్ట విప్పి చూడు పురుగులు ఉంటూ అన్న సామేత ఆయనకు సరిగ్గా సరిపోతుంది. మేము ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తాము..అక్రమాలు, ఆక్రమణల జోలికి వెళ్ళము..వాటిని ప్రోత్సహించే ప్రసక్తే లేదంటూ తన గంభీరత్వం, హుందాతనాన్ని ప్రదర్శిస్తూ స్థానికులు హితబోధ చేయడంలో ఆయనకు సాటిలేరు అనేది ఒకవైపు. మరోవైపు ఆయన కన్నుపడితే ఆక్రమణలు ఉండవు అంతా భూస్థాపితమే. పంటకాలువలు, కట్టుకాలువలు విధ్వంసానికి కార్యచరణ చేసి కార్పొరేట్ సంస్థలకు దార్శనికుడు అయ్యాడు. అధికారం, ధన బలంతో ఇరిగేషన్ అధికారులకు ఇలవేల్పుగా మారాడు. భార్య అధికార పార్టీ కౌన్సిలర్ కావడంతో ఆయన అక్రమాలకు అడ్డుఅదుపు లేకుండా పోయింది.

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ భర్త భార్య పదవిని అడ్డుపెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వార్డులో సమస్యలపై అంతగా పట్టింపు లేని ఆయన అడ్డగోలు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అభివృద్ధి మాటున పెద్ద ఎత్తున్న అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. పలు కార్పొరేట్ రియల్ సంస్థల ఆక్రమణల పర్వం తెరవెనుక కర్త, కర్మ అన్ని ఆయనే. గ్రామంలోని పలుకాలనీలు జలమయం అవడం ఆయన చలువే. అధికార పార్టీ నాయకున్ని అనే అహంకారం, భార్య పదవిని అడ్డుపెట్టుకొని అధికారులపై పెత్తనం చెలాయిస్తూ, అక్రమాలవైపు వెళ్ళకూడదు అంటూ హుకుంలు జారీ చేస్తున్నాడు. ఒకానొక సమయంలో బూతుపురాణం తప్పదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిపా లన పక్కన పెట్టి అక్రమాలకు అండగా నిలుస్తున్న ఈయన వ్యవహారం అధికార పార్టీ ప్రజల్లో నమ్మకం కొల్పోయేలా తయారైంది.

**కాలువలు భూస్థాపితం ఆయన చలువే..**

బహదూర్‌పల్లిలో పలు కార్పొరేట్ రియల్ సంస్థలకు చెందిన ఇండిపెండెంట్ విల్లాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు చేపట్టారు. హెచ్ఎండిఏ అనగానే కొనుగోలుదారులు ఆసక్తి చూపుతారు. హెచ్ఎండిఏ అనుమ తులతో కొనసాగుతున్న నిర్మాణల వెనుక ఉన్న అనేక అక్రమాలకు రూపకర్త సదరు నేత. ఆయన దర్శకత్వంలోనే బొబ్బఖాన్ చెరువు నుండి దిగువకు వెళ్ళే పంటకాలువ విధ్వంసానికి గురైంది. గొలుసుకట్టు నాలా దారి మళ్లింది. ఫిర్జాధికుంట నాల నామరూపాల్లేకుండా పోయింది. పలు ఫిర్యాదులు ఉన్నా, ఆక్రమణలు గుర్తించిన వీటిపై ఇరిగేషన్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవ డానికి ఆయనే కారణం. ఏం మాయ చేసాడో తెలియదుగాని ఇప్పుడు ఆయన ఇరిగేషన్ అధికారులకు ఇలవేల్పుగా మారడని, కాలువలను భూస్థాపితం చేస్తూ చెరువుల మనుగడ ముప్పు తెస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాలువల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపితే ఆయన బాగోతం, అధికారుల బాగోతం బట్టబయలు అవుతుంది.




## కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పయనమెటు?

✦ ఎమ్మెల్యే రేసులో బోలెడుమంది అభ్యర్థులు
✦ క్షేత్రస్థాయి క్యాడర్ ఉత్సాహంగా ఉన్నా.. ప్రధాన నాయకత్వ లోపం

కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజక కాంగ్రెస్ పార్టీలో వస్తే మాత్రం ఎవడికి వారే యమునా తీరే చందంగా మారింది. అసలు కాంగ్రెస్ పార్టీలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని నడిపే నాధుడులేక పోవడంతో పాటు వర్గపోరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎటువైపు పోవాలో తెలియని అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి దాపురించింది. ఒకదశలో నాయకుల సంఖ్యపెరుగుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే దశ, దిశలేక నడిసంద్రంలో నావలా పరిస్థితి కొట్టుమిట్టాడుతుందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ నియోజకవర్గ ప్రతినిధి అని చెప్పుకోలేని దుస్థితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ కార్యకర్తలకు నెలకొందంటే ఇంతకంటే సిగ్గుమాలిన పరిస్థితి ఏపార్టీలో ఏ కార్యకర్తకు పట్టకూడదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : ఒకప్పుడు కుత్బుల్లాపూర్ నియోజకర్గం కాంగ్రెస్ కంచుకోట.. మేడ్చెల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోలో అంతభాగమైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల పునర్ విభజనలో ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంలో మారింది. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ మెట్టమొదటి పునర్విభజన తరువాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి స్థానికంగా ఘన విజయం సాధించారు. ఇంతటి ఘనమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ నేడు నాయకత్వ లోపంతో కొట్టు మిట్టాడుతుంది. తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రాతినిత్యం వహిస్తున్న కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నేటి పరిస్థితి చూస్తే కార్యకర్తలకు ఆందోళన , నిరుత్సాహం, నిర్లిప్తత కలగక తప్పదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ తన పాధాన్యత నిలబెట్టుకుంటూనే వచ్చింది.ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్‌లో శాసనసభ్యులుగా ఓటమిపాలైన రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ లోక్‌సభ నుండి పోటీచేసి టిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిపై విజయం సాధించిన విషయం విదితమే. మల్కాజిగిరి లోక్‌సభలోని ఒక అసెంబ్లీ నియోజకవర్గమైన కుత్బుల్లాపూర్ అయితే మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచిన తద నంతరం అసలు మల్కాజిగిరి లోక్‌సభ స్థానాన్నే మరిచి తాను తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిననే భావంతో ఉన్నారని కార్యకర్తల్లో తీవ్ర అసహనం నెలకొంది. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజక పరిధికి వచ్చి కాంగ్రెస్ దశ, దిశ నిర్దేశకత్వం గురించి పట్టించుకోకపోవ డంపై కార్యకర్తల్లో ఆందోళన చోటుచేసుకుందనే విమర్శలు ఉన్నాయి.

**కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్**
**అసెంబ్లీ అభ్యర్థుల జాబితా చాంతాడంత**

నాయకత్వ లోపంతో కొట్టుమిట్టాడుతున్న కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీచేసే అభ్యర్థుల జాబితా చూస్తే తమ నాయకుల జాబితా ఇంతుందా అని కార్యకర్తలే ముక్కున వేలేసుకోక మానరు. గాంధీభవన్‌లో అసెంబ్లీ ఎన్నికల బరిలో పోటీచేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరగా ఏకంగా పదమూడు మంది తమ దరఖాస్తులను సమర్పించారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థులుగా దాఖలు చేసుకున్న వారిలో కొలను హనుమంతరెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, రాయపల్లి మోహన్‌గౌడ్, పిసరి మహిపాల్‌రెడ్డి, పోలిమెల బాలేష్, గువ్వరవి, తోటకూర వజ్రేష్‌యాదవ్, నందికంటి శ్రీధర్, అన్నె వెంకట సత్యనారాయణ, బోనగిరి సురేశ్‌యాదవ్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, కందాడి జోత్స్నాదేవి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, హుస్నిక అప్పరెడ్డి, మహ్మద్ నిజాముద్దీన్, గుంజా శ్రీనివాస్, బండి శ్యామ్‌గౌడ్, పోలీసు సుమిత్రరెడ్డి, ధూలినా సాంభశివరావ్, మహ్మద్ అహ్మద్ లద్మా, భోనగిరి ప్రభాకర్‌రెడ్డి, సత్యం శ్రీరంగం, గాలి వీరరామచంద్రబాలాజీ తదితరులు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థులుగా రంగంలో ఉన్నారు.

**మైనంపల్లి రాకపై ఉత్కంఠ..** మల్కాజిగిరి శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు టిఆర్ఎస్ పార్టీ అధిష్టానంపై తిరుగుబాటు బావుటా ఎగుర వేయటంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏక్షణంలోనైనా మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీతీర్థం పుచ్చుకుని రంగప్రవేశం చేస్తారనే అనుమానాలు ఇటు పోటీ చేసే అభ్యర్థుల్లోనూ, కార్యకర్తల్లోనూ భయం నిగూఢమై వుంది. ఒకవేళ మైనంపల్లి హనుమంతరావు కుత్బుల్లాపూర్ టికెట్ ఆశిస్తే తదుపరి ఎదుర్కొనేందుకు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకత్వం ఎలా వ్యూహాలు రచించాలనే ఆలోచనలో మ్లగుల్లలు పడుతున్నట్లు సమాచారం..

## ఖానాపూర్ శివాలయానికి 5ఎకరాల స్థలం కేటాయించాలి



ఖానాపూర్‌లోని చారిత్రక శివాలయానికి ఐదెకరాల స్థలంను వదిలి పెట్టాలని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

నార్సింగి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని ఖానాపూర్ రాజన్నగట్టుపై ఉన్న శివాలయానికి 5.ఎకరాల స్థలాన్ని వదిలిపెట్టాలని గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. తెలంగాణ ప్రభుత్వం కోకాపేట్ గుట్టలపై ఉన్న ప్రభుత్వ భూమిని డెవలప్ చేసి ఇటీవల ప్లాట్ల రూపంలో వేలం వేసింది. మొదట చేసిన అలైన్‌మెంట్‌లో ఖానాపూర్ రాజన్నగుట్టపై ఉన్న శివాలయానికి 5.ఎకరాల స్థలాన్ని వదిలిపెట్టినట్లు చూపించి, తాజాగా ఆలయ భూమిని సైతం వేలంలో ఒకరికి ప్లాటుగా మార్చి చూపించారని, దీంతో సదరు వ్యక్తి చదును చేసేందుకు వస్తే తామంతా కలిసి అడ్డుకున్నామని గ్రామస్థులు పేర్కొంటున్నారు. శనివారం మాజీ సర్పంచ్‌లు, పుర ప్రముఖులు, దేవాలయ కమిటీ ప్రతినిధులు, యువకులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున రాజన్నగుట్టపైకి వచ్చి ఆందోళన చేశారు. ఓం నమఃశివాయ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ త్రేతాయుగం నుంచి రాజన్నగుట్టపై శివాలయం ఉందని, ఇక్కడే అరణ్య వాసానికి వచ్చిన సీతారాములు శివుడికి పూజలు చేశారని మా పూర్వీకులు చెప్పారని వివరించారు. జైలుకెళ్లేందుకు సిద్దమే కాని ఆలయ భూమిని వదిలేందుకు సిద్దంగా లేమని మల్లేష్ స్పష్టం చేశారు. అనంతరం కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని నాశనం చేస్తూ గుట్టలను తొలచి ఆదాయం కోసం అమ్ముకోవడం దారుణమని, ఆఖరికి దేవాలయ భూములను కూడా లాక్కోవాలని చూస్తుండడం అన్యాయమన్నారు. దేవాలయ కమిటీ ప్రతినిధులు తలారి రాములు, మన్నె సురేష్ ముదిరాజ్, దుద్దాల రాజు మాట్లాడు తూ శివనామ స్మరణంతో మారుమ్రోగే శైవక్షేత్రం రాజన్నగుట్ట అని పేర్కొన్నారు. గుడికి 5.ఎకరాల స్థలాన్ని వదలిపెట్టాలని, రాకపోకల కోసం రోడ్డుకు స్థలాన్ని వదిలిపెట్టి ఎన్ని ప్లాట్లు చేసుకున్నా మాకు అభ్యంతరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి సహకార సంఘం చైర్మన్ తోల్‌కట్ట కృష్ణ, వెంకటేష్, విఠల్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, గణేష్, నవీన్, ధన్‌రాజు, శివరాజ్‌లతో పాటు పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతిని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలి

**ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి**

సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: ప్రపంచంలో అత్యంత చారిత్రాత్మకమైన పవిత్రమైన హిందూ దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానంను రక్షించడానికి తక్షణమే కేంద్ర ప్రభుత్వం 'తిరుమల తిరుపతి'ని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని రచయిత, కాలనిస్టు, కృష్ణాపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్దానం బోర్డుకు ఛైర్మన్‌గా హిందూ నాస్తికుడైన కరుణాకర్‌రెడ్డిని, సభ్యుడిగా లిక్కర్ స్కాంలో నిందితుడైన అరబిందో డైరెక్టర్‌గా శరత్‌చంద్రారెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించడం ఘోరమైన తప్పిదమన్నారు. ఇన్ని దారుణాలు జరుగుతుంటే ప్రధాని నరేంద్రమోదీ, బిజెపి, ఆర్ఎస్ఎస్ ఏం చేస్తున్నదని ఆయన ప్రశ్నించారు.

## కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ మెంబర్‌గా మర్రి ఆదిత్యారెడ్డి

బేగంపేట సెప్టెంబరు 9,ప్రభాతవార్త : రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీని నియమించింది.ఈ కమిటీలో ఎంసీఆర్ఎఫ్ ఛైర్మన్,టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్యారెడ్డికి కీలక పదవి దక్కింది.ఈ కమిటీ తెలంగాణా ప్రజల ఆకాంక్షలు,అభిప్రాయాలకు అనుగుణంగా మేనిఫెస్టోను రూపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది.ఈ సందర్భంగా మర్రి ఆదిత్యారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తామన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గెలిచేందుకు అవసరమైన అన్ని వ్యూహాలను రూపొందించుకుంటామన్నారు. తనకు గౌరవ ప్రదమైన పదవిని అప్పగించిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేసారు.



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆకట్టుకున్న నయనమనోహరం శ్రీకృష్ణమ్‌వందే కూచిపూడి నృత్యనీరాజనం

## ఇండో-ఇజ్రాయిల్ దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింతగా మెరుగుపడాలి: ఆర్.కృష్ణయ్య




వార్షికోత్సవాల్లో ఆర్.కృష్ణయ్యను సత్కరిస్తున్న రాజేశ్వర్‌రావు, జయసుధ, అడమ్స్ తదితరులు

సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: ఇండో-ఇజ్రాయిల్ దేశాల మధ్య అన్ని విధాలుగా స్నేహ సంబంధాలు మెరుగుపడి మరింతగా అభివృద్ధి చెందాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అకాంక్షించారు. ఇజ్రాయిల్ దేశం చిన్నిదైనప్పటికి సాంకేతికంగా, వ్యవసాయ పరంగా ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన గుర్తు చేశారు. ఇండో-ఇజ్రాయిల్ ఫ్రండ్‌షిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో అసోసియేషన్ 30వ వార్షికోత్సవాల సభలో ఆయన ప్రసంగించారు. మన దేశం ఇప్పటికే ఆనేక రంగాలలో విజయం సాధించిందని, ఇంకా సాధించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని ఇందుకు అందరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రంగాలలో విజయం సాధించి ప్రపంచ దేశాలలో భారత్‌కు గొప్ప పేరు ప్రతిష్టలురావాలన్నారు. ఇజ్రాయిల్ దేశంతో ఇంకా అన్ని రంగాలలో సంబంధాలను మెరుగుపరుచుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఛైర్మన్ డి.రాజేశ్వర్‌రావు, ప్రముఖ సినీ నటి జయసుధ, అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డా.అడమ్స్‌రాజ్ దెక్కపాటి, రాజా ఫైత్ మినిస్ట్రీ పాస్టర్ రాజాహబెల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలు అందజేశారు

## వెంకటేశ్వర పెరుమాల్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : మంత్రి తలసాని



సికింద్రాబాద్ వెంకటేశ్వర పెరుమాల్ దేవాలయంలో పూజలు చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆలయ చైర్మన్ వై.నర్సారెడ్డి తదితరులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: ఎంతో చరిత్ర కలిగిన ప్రముఖ శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ దేవస్థాన అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం మోండా డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ దేవాలయంలో నిర్వహించిన బాలాలయ ప్రతిష్ట పూజా మహోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ 200 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయ పున: నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పతిపాధనలు సిద్ధం చేయాలని చైర్మన్ నర్సారెడ్డి, దేవదాయ శాఖ అధికారులు అనీల్ కుమార్, సత్యమూర్తిలకు అదేశాలు జారీ చేశారు. ముందుగా మంత్రి తలసానికి ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం మంత్రికి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వై.నర్సారెడ్డి, ఆలయ ఈఓ సత్యమూర్తి, అభివృద్ధి కమిటీ మెంబర్లు కసిరెడ్డి నరేందర్ రెడ్డి, అజయ్ యాదవ్, నరేశ్, గోవిందన్, ప్రధాన అర్చకులు సారధి, బిఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, మహేందర్, జయరాజ్, అమర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మహిళలపై జరుగుతున్న హత్యాకాండలపై జి-20 సదస్సుచర్చించాలి

**దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్**

సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: మణిపూర్‌లో జరుగుతున్న ఆదివాసీ మహిళల హత్యాకాండలు, మానవ హక్కుల ఉల్లంఘనలపై న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరుగుతున్న జి-20 అంతర్జాతీయ సదస్సులో చర్చించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. గత8 నెలలుగా ఆదివాసీ క్రిస్టియన్, ఇండో-ఇజ్రాయల్ జాతులపై అమానుషంగా బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రభుత్వ హత్యాకాండలను ఖండిస్తూ జి-20 సదస్సులో తీర్మానం చేయాలని కోరారు. శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్ సమస్యను జి-20 సదస్సులో చర్చించకు రాకుండా ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఆరోపించారు. ఈ అంశంపై గతంలో ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్‌కు తమ పార్టీ ఫిర్యాదు చేసిందని ఆయన గుర్తు చేశారు. దేశ పారి శ్రామిక, ఆర్థిక, వ్యవసాయ, సహజ వనరులను జి-20 దేశాల పెట్టుబడిదారి వర్గాలకు నరేంద్ర మోదీ తలవొగ్గుతూ ఆనేక అంశాలపై దేశాన్ని జి-20 దేశాల ప్రతినిధులకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.

## గోడకూలి ముగ్గురు కూలీల మృతి సంఘటనలో ఎసిపి, ముగ్గురు అధికారుల సస్పెన్షన్

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : ఆరవ అంతస్తులో పని చేస్తుండగా ఒక్కసారిగా గోడ కూలిపోవడంతో ముగ్గురు కూలీలు కిందపడి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బిద పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటీలో చోటు చేసుకున్న సంఘటన పాఠకులకు విధితమే. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఆరవ అంతస్తు నిర్మిస్తుండడంతో జరిగిన ప్రమాదంలో అధికారుల పని తీరుపై జిహెచ్ఎంసి కమీషనర్ రోనాల్డ్ రోస్ సీరియస్ అయ్యారు. అడ్డగుట్టలో సర్వే నెంబర్ 176పి, 177పి, 182పిలోని 668 చదరపు గజాలలో దాసరి సంతోష్, దాసరి శ్రీరామ్ అనే వ్యక్తులు ఐదు అంతస్తుల అనుమతి తీసుకొని, అదనంగా మరో అంతస్తు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నట్లు తెలిసింది. అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహించడంతో పాటు ముగ్గురి కూలీల మరణానికి కారణమైన కూకట్‌పల్లి టిపిఎస్ శ్రీనివాసును జిహెచ్ఎంసి కమీషనర్ రోనాల్డ్ రోస్ సస్పెండ్ చేశారు. అలాగే తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన జోనల్ సిటీ ప్లానర్ ఉమాదేవి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుస్మిత, నోడల అధికారి రమేష్కుఉ మెమోలు జారీ చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా పలు బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయని, వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి విచారణ జరిపి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని రోనాల్డ్ రోస్ తెలియజేశారు.

## క్రీడాకారులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి : డిజిపి అంజనీకుమార్




మారేడ్‌పల్లి డక్కన్ క్లబ్‌లో చెస్ టోర్నమెంట్స్‌లో ప్రసంగిస్తున్న డిజిపి అంజనీ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ అంజనేయ గౌడ్

కంటోన్మెంట్,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే రాష్ట్రం అన్నిరంగాలల్లో అబివృద్ధి చెందిందని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజనీ కుమార్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ అంజనేయ గౌడ్‌లు తెలిపారు. శనివారం ఈస్ట్ మారేడ్‌పల్లిలోని డక్కన్ క్లబ్‌లో నిర్వహించిన తెలంగాణ ఎలైట్ చెస్ ఛాంపియన్‌షిప్ 2023 క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత మంచినీరు, విద్యుత్ సరఫరాతో పాటు క్రీడా రంగాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అదే విధంగా ఐటీ, మెడికల్ రంగాల్లో కూడా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువత చదువుతో పాటు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో ప్రతిభకనబర్చాలన్నారు. ఈ సందర్భంగా డిజిపి అంజనేయ రెడ్డి, శాట్స్ చైర్మన్ అంజనేయ గౌడ్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి చెస్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బి.అనీల్‌కుమార్, ఉపాధ్యక్షులు ఏ.ముఖేశ్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.శ్యామ్, కోశాధికారి వి.వెంకటేశ్వర్ రావ్, కమిటీ మెంబర్స్ చింతపండు మల్లేశ్, ఎం.శ్రీనివాస్, డి.వెంకటేశ్, బి.అనురాధ నాయుడు, కె.నర్సింహా, ఎస్.శ్రీరామ్,తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఎస్.ప్రసాద్,ప్రధాన కార్యదర్శి ఏ.జయచంద్ర, కోశాధికారి సి.హెచ్.రవింద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 90 మంది ఎలైట్ ప్లేయర్‌లు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో చెరువులో పడి వ్యక్తి ఆత్మహత్య



మోహన్ మృతదేహం

జవహర్‌నగర్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని సంతోష్‌నగర్‌లో నివసించే మోహన్ (55)కు ఇద్దరు భార్యలు. పెద్ద భార్య వరంగల్‌లో ఉంటుండగా మోహన్ చిన్న భార్య ఇద్దరు పిల్లలతో జవహర్ నగర్‌లోని సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. గత కొంత కాలంగా మోహన్‌కు చిన్న భార్యకు గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చిన్న భార్య మోహన్‌పై ఇటీవల జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసింది. పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ విషయమై మోహన్ తీవ్ర మానసిక వేదనకు గురైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం చర్చి మల్కారం చెరువులో మృతదేహం తేలుతుందని స్థానికులు గమనించారు. విషయాన్ని పోలీసులకు తెలుపడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం మృతదేహం మోహన్‌గా గుర్తించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మేరీ మాటి.. మేరా దేశ్ కార్యక్రమం ద్వారా మట్టిని సేకరిస్తున్న జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

## మేరీ మాటి.. మేరా దేశ్ కార్యక్రమంలో మట్టి సేకరణ

గోషామహల్,సెప్టెంబర్ 9ప్రభాతవార్త:దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు మేరకు గ్రేటర్ హైదరాబాద్‌లో బిజెపి నాయకులు,మేరీమాటి.. మేరాదేశ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమం లో బిజెపి నాయకులు రఘుకాంబ్లే,మయూర్ కుశాల్కర్, శర్మ,వికాస్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని చారిత్మక తారమతి బారాధారీలో జరిగిన నాట్య తీరంగిణి వారు నిర్వహించిన రంగప్రవేశం కార్యక్రమంలో నాట్యం చేస్తున్న ఇషితా పెద్దిరెడ్డి

## చింతల్ బస్తీలో ఘనంగా ఆరోగ్యమాత ఉత్సవాలు

ఖైరతాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: రాజధాని నగరం, ఖైరతాబాద్ చింతల్ బస్తీలోని ఆరోగ్యమాత ఉత్సవం లక్షలాది మంది భక్తుల ప్రార్థన గీతాల మధ్య ఘనంగా జరిగింది. ఉత్సవమే ఆరోగ్యమాత ఉత్సవం అంటున్నారు. అక్కడికి తరలివచ్చిన భక్తజనం చర్చి ప్రాంతం, బయట పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఎక్కడ చూసినా రంగు రంగుల పూలు, విద్యుత్ దీపకాంతులతో వెల్లివిరిసింది. చర్చీఫాదర్ భారీ ఏర్పాట్లు చేశారు. చిన్నారుల నుంచి కులవృద్ధుల వరకు అందరూ ఆరోగ్యమాత.. మేరిమాత శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చర్చీ ప్రాంగణంలో మాత భక్తి గీతాలను, ప్రార్థనలు చేసి తమ కుటుంబాలు బాగుండాలని వివిధ కోరికలతో పాటు నుంచి భవిష్యత్తును ప్రసాదించాలని, చల్లంగా చూడాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించుకున్నారు. ఇలా ప్రార్థనలు చేస్తూనే మేరీమాత వద్ద, సమీపంలోని క్రీస్తు శిలువ వద్ద పలు రకాల క్యాండిల్స్ వెలిగించి కొబ్బరికాయలు కొట్టారు. ఎవ్వరికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఇటు చర్చీ ఫాదర్, పోలీసులు అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రతియేటా భక్తజనం సంఖ్య పెరుగుతూ వస్తుందని నిర్వహకులు తెలిపారు.

## సికింద్రాబాద్ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వండి



దరఖాస్తును సమర్పిస్తున్న రాచమల్ల కృష్ణమూర్తి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: బీజేపీ మహంకాళి జిల్లా ఉపాధ్యక్షుడు, సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నారు. నాంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తును సమర్పించారు. తనకు సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. దశాబ్దాలుగా తన కుటుంబం పార్టీకి సేవలు అందిస్తోందని, తనకు టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తానని తెలిపారు.

## కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా : లాస్య నందిత



గృహ లక్ష్మి పథకానికి దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న లాస్య నందిత

కంటోన్మెంట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. శనివారం కంటోన్మెంట్‌లోని పలు వార్డులకు చెందిన మహిళలు లాస్యను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. గృహ లక్ష్మి పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి టిక్కెట్ కోసం ధరఖాస్తు చేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి టిక్కెట్ కోసం శనివారం రాష్ట్ర బిజెపి కారా ్యలయంలో ధరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి తనకు బిజెపి టిక్కెట్ ఇవా ్వలని కోరుతూ ధరఖాస్తు అందజేయటం జరిగిందని తెలిపారు. బిజెపి నాయకులు అడికె జనార్ధన్, నందు, బాబు కోవకుల, శ్రీ కాంత్ రెడ్డి, చిన్న, పాండు యాదవ్, శేఖర్, శివగౌడ్, ప్రదీప్, రాజ్ కుమార్, సాయి. పవన్, యాదగిరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కరాటే కల్యాణి దరఖాస్తు

**సనత్‌నగర్, జూబ్లీహిల్స్, నారాయణపేట, ఖమ్మం స్థానాలకు అందజేత**



హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: బిజెపి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా సినీనటి కరాటే కళ్యాణి దరఖాస్తు చేసుకున్నారు. శనివారం తనఅనుచరులతో కలిసి నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయానికి వెళ్ళి సనత్‌నగర్, జూబ్లీహిల్స్, నారాయణపేట, ఖమ్మం స్థానాల నుంచి ఆమె అభ్యర్థిగా దరఖాస్తు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిష్టానం తాను దరఖాస్తు చేసిన నాలుగుచోట్లలో ఎక్కడ కేటాయించినా గట్టిపోటీ ఇచ్చి గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు.

## సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

బేగంపేట సెప్టెంబరు9, ప్రభాతవార్త : ఫుట్‌ఫాత్ వ్యాపారులు సమయ పాలన పాటించకుంటే కఠిన చర్యలు చేపడతామని రాంగోపాల్‌పేట ఇన్స్‌పెక్టర్ లింగేశ్వర్ హెచ్చరించారు. శనివారం రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఫుట్‌ఫాత్ వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణ దారులతో ఆయన సమావేశం నిర్వహించారు. దుకాణ దారులతో ఆయన సమావేశం నిర్వహించారు. రాత్రి గం 12లు దాటిన తరువాత పాన్‌షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటల్స్ దుకాణాలను తప్పకుండా మూసివేయాలన్నారు.




నాంపల్లి కోర్టులో శనివారం మెగా లోక్ అధాలత్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎంఎం దుర్గా ప్రసాద్, చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

## చంద్రబాబు అరెస్టు దారుణం: బిల్డర్ ప్రవీణ్



వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న టిడిపి నేతలు బిల్డర్ ప్రవీణ్, కిషోర్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : టిడిపి అధినేత, మాజీ ఎంసి నారా చంద్రబాబునాయుడుని స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం పేరుతో అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు బిల్డర్ ప్రవీణ్ తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేతకాని వైసిపి ప్రభుత్వం టిడిపి నాయకులను అరెస్టు చేస్తోందని, ఏపీలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ఓడిపోతామని గమనించిన జగన్‌రెడ్డి, చంద్రబాబును నిలువరించడానికి చేసే ప్రయత్నమే ఈ అక్రమ అరెస్టు అని తెలిపారు. సంబంధంలేని కేసులతో అరెస్టు చేయడం అత్యంత దారుణమని, జగన్మోహన్‌రెడ్డి ప్రజలు సరైన గుణపాఠం చెప్పేరోజులు దగ్గర పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్, భాస్కర్, శ్రీనివాస్, వేణు, రాంచందర్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## గుంజ శ్రీనివాస్‌కు కుత్బుల్లాపూర్ టిక్కెట్ కేటాయించాలి

**కాంగ్రెస్ పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంఘాల నాయకుల విజ్ఞప్తి**



సమావేశంలో ఐక్యత చాటుతున్న జెబి రాజు, ఐలయ్యగౌడ్, వేముల వెంకటేష్, గోల్లపల్లి దయానందరావు

సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాత వార్త: అత్యంత వెనుకబడిన కులమైన వడ్డెర సామాజిక వర్గానికి చెందిన గుంజ శ్రీనివాస్‌కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టిక్కెట్‌కు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి సంఘాల నేతలు కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశాయి. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధికి గుంజ శ్రీనివాస్ కృషి చేస్తున్నారని ఆయన టిక్కెట్ కేటాయిస్తే తామంతా ఆయన వెంటే ఉండి గెలిపిస్తామని, ఆయన సునాయసంగా విజయం సాధిస్తారని సంఘాల నేతలు స్పష్టం చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ బిసి సంఘాల ఐక్యవేదక కన్వీనర్ జి. ఐలయ్యగౌడ్ అధ్యక్షతన వహించగా సమావేశంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు జె. బి. రాజు, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేష్, ప్రముఖ కార్మిక నేత గోల్లపల్లి దయానందరావు, వివిధ సంఘాల నేతలు సంజీవరావు, ఎంఎ హమీద్, ఒగిరాల సృజనమ్మ తదితరులు మాట్లాడుతూ మూడు దశాబ్ధాలు పాటు ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడిగా, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ పనిచేశారని తెలిపారు. శ్రీనివాస్‌కు టిక్కెట్ ఇవ్వాలని త్వరలో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి కూడా విజ్ఞప్తి చేస్తామన్నారు.

## ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఆక్రమించుకుంటున్నారు

**బీజేపీ మేడ్చల్ మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి**



బేగంపేటలో ఛాయ్ పే చర్చా కార్యక్రమంలో వివరాలు వెల్లడిస్తున్న పన్నాల, ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, యామగోని

బేగంపేట సెప్టెంబరు 9, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన వారు ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఆక్రమించుకుంటున్నారని బీజేపీ మేడ్చల్ మల్కాజ్ గిరి ?అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి ఎద్దేవా చేసారు. బేగంపేట డివిజన్ శ్యాంలాల్ బిల్డింగ్ లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి యామగోని గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ ఛాయ్‌పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో వ్యతిరేకత, ఓటమి భయంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాదయాత్ర బాట పట్టారని ఆయన అన్నారు. అంతా అభివృద్ధి చేసామంటూ వారు గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప చేతల్లో చేసిందేమి లేదన్నారు. ఇది తమ ఘనత అని ఆయన అన్నారు. గడచిన 9సంవత్సరాలుగా అర్హులైన వారికి రేషన్ కార్డులు , ఇవ్వలేక పోయారని, ఫించన్లు రావడం లేదని, ఇటీవల ఎమ్మెల్యేలు బస్తీలలో పర్యటించిన సమయంలో ప్రజలు తమ సమస్యలతో స్వాగతం పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి కళావతి, సీనియర్ నాయకులు వంశీ, గంజి వంశీ, బాలశంకర్, శ్రీరామ్, శ్రీనివాసరెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఫాథర్స్ అసోసియేషన్



పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కాథలిక్ ఫాథర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 100రోజుల ప్రగతియాత్రను పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను సత్కరించి ఫోటోను బహుకరించి మూడవసారి ఎమ్మెల్యే అధిక మెజార్టీతో విజయం సాధించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి బుచ్చయ్య, పాథర్స్ బెంజిమన్, చెన్నయ్య, జోగిరెడ్డి, జోసెఫ్, రాజశేఖర్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షెరో క్వీన్ 2023 అవార్డుల ప్రధానం

**వివిధ విభాగాల్లో 27మంది మహిళకు అందజేత**

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: గృహిణులు సాధారణంగా చేసే పనులకు ఎలాంటి గుర్తింపు లేకుండా పోతుంది. అందుకే సాధారణ గృహిణులను కూడా అద్భుతమైన చెఫ్‌లుగా మలచి వారిచేతుల మీదుగా వండించి పదిమందికి అందించేందుకు షెరో అనే సరికొత్త ఫ్లాట్ ఫాం ఏర్పడింది. ఈనేపథ్యంలో ప్రతిఏడాది ఇంటివంటలో ప్రతిభకు పురస్కారాలు అందజేస్తుంది. ఈనేపథ్యంలో 2023 సంవత్సరానికి గానూ షెరో క్వీన్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మాసబ్‌ట్యాంక్‌లోని జెన్‌టియూ ఫైన్‌ఆర్ట్స్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సినీహీరో సుమన్, షెరో ఫ్లాట్‌ఫాం వ్యవస్థాపకులు జయశ్రీ, తిలక్ వెంకట్‌స్వామిలు సునీతకు అవార్డును అందజేశారు. ఈసందర్భంగా నిర్వాహాకులు మాట్లాడుతూ షెరోలో సూపర్‌చెఫ్ కావడానికి గృహిణులకు పెద్దగా అర్హతలు , అనుభవం అవసరం లేదని తాము అందించే మెలుకువలు సహాయంతో సొంతంగా హోంఫుడ్ వ్యాపారం చేసుకోవడానికి వీలుంటుందన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తా : వెంకటేష్ యాదవ్



చిదంబరేశ్వర భక్త సమాజం నూతన కమిటీ ఎంపికలో పాల్గొన్న వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్

నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలోని దేవాలయాల అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తామని వైస్ ఛైర్మన్, దేవాలయ కమిటీ నూతన చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం నార్సింగిలోని పుర ప్రముఖులు, వయోజనులంతా కలిసి చిదంబరేశ్వర భక్త సమాజం, హనుమాన్, పోచమ్మ ఆలయ కమిటీల సభ్యులంతా కలిసి ఏక గ్రీవంగా నూతన కమిటీని ఎంపిక చేశారు. నూతన కమిటీ చైర్మన్‌గా వెంకటేష్ యాదవ్‌ను ఎన్నుకున్నారు. దేవాలయాల నూతన కమిటీ చైర్మన్‌గా వెంకటేష్ యాదవ్, అధ్యక్షులుగా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాము, బాబురావ్, సురేష్, శ్రీనివాస్, సుభాష్, జయసింహ, ప్రభు, ప్రవీణ్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా రాము, మహేష్, సురేష్, శ్రీనివాస్, నగేష్, కార్య నిర్వాహక కార్యదర్శిలుగా సాయి, రాజేష్, అరవింద్, చింటు, బాల్‌రాజ్, బాలు, శ్రీనివాస్‌రెడ్డి, వేణు, కోశాధికారులుగా సతీష్‌గౌడ్, సభ్యులుగా ప్రభాకర్, రాకేష్, లక్ష్మణ్, కృష్ణ, గోపాల్, గణేష్‌రెడ్డి, రామన్‌రెడ్డి, సలహాదారులుగా జ్ఞానేశ్వర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, చంద్రయ్య, శ్యాంరావ్, మహేందర్ యాదవ్, మల్లయ్య, నర్సిహ్మ, అంజయ్య, అశోక్ ఎంపికయ్యారు.

## ఎమ్మెల్యే కాలేరు చొరవతో సుందరంగా బర్కత్‌పుర హౌసింగ్‌బోర్డు పార్కు

**అధునిక హంగులతో రూపుదిద్దుకున్న బర్కత్‌పుర హౌసింగ్‌బోర్డు పార్కు**







హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : విశాలమైన పచ్చిక మైదానం.. ఆకట్టుకునేలా చెట్లు.. వివిధ రకాల ఆటవస్తువులు.. జీమ్ పరికరాలు.. ఇలా ఆధునిక హంగులతో అందంగా రూపుదిద్దుకుంది బర్కత్‌పురలోని హౌసింగ్ బోర్డు కాలనీ పార్కు. సుమారు రూ.1కోటీ 50 లక్షల వ్యయంతో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చొరవతో ఈ పార్కు పూర్తైంది. కాచిగూడ డివిజన్ బర్కత్‌పురలోని హౌసింగ్ బోర్డు పార్కు చుట్టు పటిష్టమైన గ్రిల్స్‌ను నిర్మించి, ప్రవేశ ద్వారం వద్ద వివిధ రూపాల్లో కళాకృతుల నిర్మాణం. పార్కులోకి వాకింగ్‌కు వచ్చే ప్రజలకు పచ్చని గడ్డితో వాకింగ్ ట్రాక్ రోడ్డు, పిల్లలు ఆడుకోవడానికి వివిధ రకాల ఆట వస్తువులు, వాకర్స్ సమావేశాలను నిర్వహించడానికి పూర్తి వెంటిలేషన్‌తో విశాలమైన ప్రత్యేక గదిని నిర్మించారు. అదే విధంగా ఆధునాతన జీమ్ పరికరాలను ఏర్పాటు చేశారు. ఇక్కడికి వచ్చే సందర్శకులు, వాకర్స్ కోసం పార్కులోని గోడలపై వినూత్నమైన చిత్రాలు పొందుపరిచి, పార్కు చుట్టు, ఇరువైపుల సుమారు మూడువేల మొక్కలను నాటారు. ప్రజల సౌకర్యార్థం ఓపెన్ జీమ్ ఏర్పాటు, ఫుట్ పాత్‌లపై బెంచీలను ఏర్పాటు చేయించారు.

అంబర్‌పేట నియోజకవర్గ ప్రజల సహాకారంతో పార్కుల సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పార్కును ఆధునీకరిస్తున్నామని చెప్పారు. గత ఎమ్మెల్యేలు ఎవరూ ఈ పార్కుల అభివృద్ధిని పట్టించుకోకపోవడంతోనే ఆవి శిథిలావస్థకు చేరాయని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం పార్కులు, రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ సిస్టమ్స్, కమ్యూనిటీహాళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు, బస్తీ ధావాఖానాలు, వీధిదీపాలు, ప్రధాన రహదారుల్లో లైటింగ్ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేశామని చెప్పారు. పార్కులను స్థానిక ప్రజలు పూర్తిస్థాయిలో సంరక్షించుకోవాలి, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్న పిల్లల నుండి వృద్ధులు, మహిళలు నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా వెళ్లి సేదా తీరేలా పార్కును ఆధునీకరించామని చెప్పారు.



సమావేశంలో పాల్గొన్న జూటూరు కీర్తిరెడ్డి

## బీజెపి ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా విస్తృతస్థాయి సమావేశం

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : బీజెపి ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల విస్తృత స్థాయి సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు, జూబ్లీహిల్స్ భాజపా నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి పాల్గొన్నారు. శనివారం సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగిన ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, భాజపా మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావులు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## 17న శ్రీరామ్‌దేవ్ జన్మోత్సవాలు



శ్రీ రామ్‌దేవ్ భక్త సంఘం ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : శ్రీ రామ్‌దేవ్ భక్త సంఘం భాగ్యనగర్–హైదరాబాద్ ఆధ్వర ్యంలో సెప్టెంబరు నెల 17 ఆదివారం శివరాంపల్లిలోని రామ్‌దేవ్ మందిరంలో ఘనంగా శ్రీ రామ్‌దేవ్ 2023 జన్మోత్సవాలను ఘనంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే శనివారం శ్రీ రామ్‌దేవ్ భక్త సంఘం ప్రతినిధులతో కలిసి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఉత్సవాలలో ఎకు ్కవ సంఖ్యలో భక్తులు హాజరవుతున్న సందర్భంగా జిహెచ్ఎంసి, విద్యుత్, వాచ్ఎండబ్ల్యుఎస్ అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ ఏర్పాట్లు చేయాలన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అక్రమం



రసూల్‌పురా ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద ఆందోళణ చేస్తున్న టీటీడీపీ నేతలు

బేగంపేట సెప్టెంబరు 9, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను నిరసిస్తూ తెలంగాణా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రసూల్‌పురా ఎన్‌టిఆర్ విగ్రహం ఎదుట ఆ పార్టీ శ్రేణులు ఆందోళణ నిర్వహించాయి. ఈ సందర్భంగా టీటీడీపీ రాష్ట్రమాజీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింహులు, టీటీడీపీ రాష్ట్రబీసీ సెల్ అధ్యక్షులు శ్రీపతి సతీష్‌కుమార్, టీటీడీపీ రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి ముప్పిడి గోపాల్ లు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రంలో కీలకంగా వ్యవహరించిన నాయకుడు అన్నారు. అలాంటి నాయకుడిని అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఈ కార్య క్రమంలో గడ్డిపద్మావతి, రాజు, ప్రవీణ్, దళితరత్న దర్గా రవికుమార్ పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి బిజెపి టికెట్ కోసం దరఖాస్తు చేసిన కొరడాల నరేష్



టికెట్ కెసం దరఖాస్తు అందజేస్తున్న డాక్టర్ నరేష్

మూసాపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరదాల నరేష్ తెలియజేశారు. శనివారం అసెంబ్లీ టికెట్ దరఖాస్తు చేయడం కోసం ప్రజలతో పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్ళి నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో టికెట్ కోసం అప్లై చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో తన సామాజికవర్గం ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలతో ఒక విద్యావేత్త నాకు మంచి సంబంధాలు కలిగి ఉన్నానని, బిజెపి పార్టీలో గత 25ఏళ్ళుగా విధేయత కలిగిన పార్టీ కార్యకర్తగా అంచెలంచెలుగా ఎదిగి క్రమశిక్షణగా పార్టీకి బద్ధుడైన ఉన్నట్లు తెలియజేశారు. అందుకే శేరిలింగంపల్లి టికెట్టు పార్టీ తనకు కేటాయిస్తుందని నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ప్రజలు భారతీయ జనతా పార్టీని శేరిలిం గంపల్లి నియోజకవర్గంలో గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని నరేంద్రమోడీ పాలన తెలంగాణ రాష్ట్రంలో రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్. హరికృష్ణ, నర్సింగ్‌రావు, కమలాకర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, బీసీ మోర్చా సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్, శంకర్, మహిళా మోర్చా నాయకురాలు లలితారెడ్డి, జయశ్రీ, మమత తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**



నాలా ప్రాంత పరిస్థితులను జీహెచ్ఎంసీ కమీషనర్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. శనివారం జీహెచ్ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రోస్‌తో కలసి ఆయన ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ గోశాల నుండి ఇందిరాపార్కు వరకు నాలా అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. నాలా చుట్టుపక్కల నివసించే బస్తీ వాసులకు పలు సూచనలు చేశారు. నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కొనసాగుతోందని, రిటర్నింగ్ వాల్ పూర్తి అయ్యే వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవికిరణ్, ఈఈ శ్రీనివాస్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఈఈ గోపాల్, డీఎంసీ తిప్పర్తి యాదయ్య, ఏఎంహెచ్ఓ మైత్రేయి, డిఈ సన్నీ, బీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ, వల్లాల శ్యాం యాదవ్, ముచ్చుకుర్తి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్, ముఠా శివసింహ, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేసిన పల్లపు గోవర్ధన్



పార్టీ ప్రతినిధులకు దరఖాస్తు ఫారాన్ని అందజేస్తున్న గోవర్ధన్

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : అతి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిష్టాత్మకమైన ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు, భాజపా సీనియర్ బీసి నేత పల్లపు గోవర్ధన్ శనివారం దరఖాస్తు చేశారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఈ మేరకు పార్టీ ప్రతినిధులకు దరఖాస్తు ఫారాన్ని అందజేశారు. గత 25 ఏళ్ళుగా పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న పల్లపు గోవర్ధన్, ప్రస్తుతం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుత శాసనసభ్యుని భూ కబ్జాలపై ఎన్నో పోరాటాలు చేశారు. ఇటీవల బంజారా భవన్‌లో బీసిల సదస్సును కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిమోడీ మార్గనిర్దేశకత్వంలో, కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్‌రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్. గౌతంరావు సహకారంతో విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తల కృషితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భాజపా విజయదుందుభి మోగించటం తథ్యమన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీసీలు కలిసికట్టుగా పనిచేయాలి: పుంజాల వినయ్‌కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో బీసీ కులాలంతా ఐక్యమత్యంగా ఉండి పార్టీలకు కనువిప్పు కలిగించాలని తెలంగాణ సమాజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వినయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పర్వత సతీష్ కుమార్ అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వివేకానందనగర్ డివిజన్ పిజెఆర్ ఫంక్షన్ హాల్లో బీసీ నాయకులని కలిసిన తెలంగాణ సమాజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంజాల వినయ్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీసీలు అంతా కలిసికట్టుగా ఒకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బతుల సిద్దేశ్వర్, చింతల వెంకటస్వామి, వడ్డెర భూషయ్య, పంతుల మల్లయ్య, చంద్రయ్య, రాం నర్సయ్య, సంజీవ్, ప్రవీణ్, మనోజ్, నాని, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లులో బిసిలకు సబ్‌కోటా ఇవ్వాల్సిందే

**బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, సుధాకర్

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం తీసుకురాబోతున్న 33శాతం మహిళా రిజర్వేషన్ బిసిలకు సబ్‌కోటా ఇవ్వాల్సిందేనని లేకుంటే ఎట్టిపరిస్థితుల్లోనూ ఆబిల్లును ఒప్పుకునేది లేదని తెలంగాణ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జనగణన, బిసి గణన చేసి జనాభా దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు పెంచి ఆర్టికల్ 340కు సార్థకత తేవాలని బిసిసంక్షేమసంఘం ఉద్యమం చేస్తుంటే ఏమాత్రం పట్టించుకోని కేంద్రం బిసిలకు అన్యాయం చేసే మరోచర్చకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బిల్లుపెట్టాలని అడిగినప్పుడల్లా మహిళా బిల్లు తెరపైకి తెస్తుందన్నారు. కావున మహిళా బిల్లులో బిసి మహిళలకు 50శాతం వాటా ఇవ్వాలన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటటికైనా బిసిలకు 50శాతం రిజర్వేషన్, మహిళా బిల్లులో బిసిలకు సబ్‌కోటా పెట్టి ఎస్సీ, ఎస్టీ వలే సమ నిష్పత్తిలో కేటాయింపులు చేయాలని తమ డిమాండ్ల సాధనకు ఈనెల 12న ఇందిరాపార్కు వద్ద నిరాహార దీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నీల వెంకటేష్, రాజేందర్, పి. సుధాకర్, అనంతయ్య, మహేంద్రగౌడ్ పాల్గొన్నారు.

## ఇళ్లు కూలీ గాయాలైన వారిని పరామర్శించిన డిప్యూటీ మేయర్



తార్నాక, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: చంద్రబాబునాయుడునగర్ బస్తీలో వర్షం కారణంగా ఇళ్లు కూలి గాయాలకు గురైన వారిని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శోభన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. వరుసగా కురుస్తున్న వర్షానికి చంద్రబాబునాయుడు బస్తీలో శనివారం స్లాబు సిమెంటు పెచ్చులూ ఊడి ఓ ఇళ్లు కూలింది. దీంతో అందులో ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా రెవెన్యూ సిబ్బందికి డిప్యూటీ మేయర్ సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి వచ్చి వివరాలను సేకరించారు. స్థానికలతో డిప్యూటీ మేయర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లు కూలిపోయిన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేలే చూస్తామని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్ యాదవ్, కోళ్ల సురేష్, మల్లేష్, శివశంకర్ పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో సమస్యలు లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



పాదయాత్రలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలో సమస్యలు లేకుండా చేయడమే కాకుండా అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే ప్రధాన లక్ష్యమని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్‌పల్లి డివిజన్‌లో ప్రజా సమస్యలపై అన్ని విభాగాల అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర నిర్వహించారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని సంగీత్‌నగర్, దయార్‌గూడ, కొమంగడ్డ, కేరళ బస్తీ, దేవినగర్, గాయత్రినగర్, రామయ్య నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఎక్కడ తిరిగిన అడుగడుగునా మహిళలు హారతులు పట్టి ఎమ్మెల్యే కృష్ణారావుకు స్వాగతం పలికారు. తాను చిన్నప్పటి నుండి కూకట్‌పల్లి ప్రాంతంలో పెరిగానని స్థానిక ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచానన్నారు. ఈ సందర్భంగా పర్యటనలో పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన హామీలను నెరవేర్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే

**సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న సంజీవ్‌నాయక్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: గిరిజనులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ అన్నారు. ఈమేరకు శనివారం సేవాలాల్‌సేన 9వ ఆవిర్భావ వేడుకలను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంజీవ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తండాలను పంచాయితీ లుగా మార్చాలంటూ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తే పోలీసులు అరెస్ట్ చేసి జైల్లో పెట్టారన్నారు. నాడు కాంగ్రెస్, మరే ఇతర పార్టీల నాయకులు, మంత్రులు స్పందించలేదన్నారు. అప్పటి ఉద్యమ నేత నాయిని నర్సింహా మ్రెడ్డి వారిని వారించి అడ్డుకుని జైల్లో ఉన్న తనతోపాటు గిరిజన నాయకులకు విడిపించి అన్నం పెట్టించారన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ ఎల్ జీవన్‌లాల్ నాయక్, సేవాలాల్‌సేన గ్రేటర్ అధ్యక్షులు వడ్త్యా కళ్యాణ్‌నాయక్, ప్రేమ్‌చంద్‌నాయక్, కిషన్ నాయక్, మోతిలాల్ నాయక్, హనుమాన్ నాయక్, ప్రొఫెసర్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నటజీవన చరిత్రలో అజరామర కారణజన్ముడు నాగేశ్వరరావు

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**



విజేతలకు బహుమతులు అందజేస్తున్న రమణాచారి, తనికెళ్ళ

రవీంద్రభారతి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : డా. అక్కినేని నాగేశ్వరరావు కారణజన్ముడు, రంగస్థలం నాటకాల నుండే పైకివచ్చి సినిమారంగంలో అద్భుత నటనతో పేరుప్రఖ్యాతులు పొంది నటజీవన చరిత్రలో అజరామరమైన వ్యక్తి, తెలుగువారి గుండెల్లో సదా చిరంజీవిగా ఉండే మహోన్నతుడన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఆయన పేరున నాటకపోటీలు నిర్వహించి విజేతలను ఘనంగా సత్కరించి బహుమతులు అందజేస్తున్న సారిపల్లి కొండలరావు, నిర్వహిస్తున్న యువకళావాహినిలను అభినందించారు. డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా సారిపల్లి కొండలరావు సారధ్యంలోని డా. అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్, యువకళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో 3రోజులుగా జరుగుతున్న 29వ ఉభయ తెలుగురాష్ట్రాలస్థాయి నాటిక పోటీ ప్రదర్శనలు ముగింపు సందర్భంగా నాటిక పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి, సారిపల్లి కొండలరావు, గౌరవ అతిథి డా. కె.వి.కృష్ణకుమారి, విశిష్ట అతిథులు తనికెళ్ళ భరణి, డా. ఆర్.శ్రీనివాసరావు, రేలంగి నరసింహారావు, లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి పోటీల్లో విజేతలు ఉత్తమ ప్రదర్శన ప్రథమం-ఖరీదైన జైళ్లు 15వేలు; ద్వితీయం-పక్కింటి మొగుడు 10వేలు; తృతీయం-కొత్తపరిమళం 5వేలు; ఉత్తమ నటుడు ఎన్.రవీంద్రరెడ్డి; నటి జి.శోభ; విలన్ ఎం.వెంకటరాజు; హాస్యనటుడు ఉన్నం వెంకటశేషయ్య; బాలనటుడు కౌసిక్‌రాజు; సంగీతం సురభి నాగరాజు తదితరులకు ఆయా రంగాల్లో ఉత్తమ అవార్డులను ప్రదానంచేసి అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందుంటుంది



పద్మావతి నగర్‌లో పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ మేరాజ్ నగర్ బస్తీలలో స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అడుగడుగున మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఒక పక్క జోరుగా వర్షం కురుస్తున్నప్పటికి వానలు సైతం లెక్కచేయకుండా ప్రజల వద్దకే వెళ్ళి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. తాను ప్రజల కిచ్చిన హామీలను పూర్తి స్థాయిలో పరిష్కరించడం జరిగిందని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లితిరుపతి, పద్మావతి నగర్ బస్తీ అధ్యక్షులు జావేదుద్దీన్, డివిజన్ యువజన అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి, వార్డు కమిటి సభ్యులు కొండం సంపత్‌రెడ్డి, ఎమ్‌ఏ రహీమ్, సంజీవరెడ్డి, జ్ఞానేశ్వర్, యోగిరాజు స్వామి, బ్రహ్మ, కమల్ వాసన్, పార్వతమ్మ, ముత్యాల దుర్గ, లక్ష్మీ, నజ్మా, జుబేర్, తదిదతరులు పాల్గొన్నారు.

## ఎపి సిఎంకు వ్యతిరేకంగా గోషామహల్ టిడిపి నాయకుల నిరసన



గోషామహల్, సెప్టెంబర్ 9ప్రభాతవార్త:తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ గోషామహల్ నియోజకవర్గం టిడిపి నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు కెడి దినేష్, మాజీ కార్పొరేటర్ ఊర్మిలాదేవి, అనిల్‌కుమార్, ప్యాట నందకిషోర్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసినట్లు దుయ్య బట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రేమ్‌కుమార్, వినోద్‌కుమార్, ప్రకాష్‌శర్మ, ఆనంద్, రాజుముదిరాజ్ పాల్గొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థికి ధరఖాస్తు చేసుకున్న లక్ష్మన్‌రావుగుప్త



అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్ 9ప్రభాతవార్త: తెలంగాణ భజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఆర్ లక్ష్మన్‌రావుగుప్త అభిమానులతో కలిసి వెళ్లి తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి గోషామహల్ నియోజకవర్గం అభ్యర్థి కోసం ధరాఖాస్తు చేశారు.

## ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేస్తా : మర్రి రాజశేఖర్ రెడ్డి



బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు ఇటుక శ్రీ కిషన్ మాదిగ, అజిత్ కల్యాణ్ తదితరులు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలిపి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పార్లమెంట్‌కు నివేదిక పంపేందుకు సంపూర్ణ మద్దతు తెలుపాలని కోరుతూ శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బిఆర్ఎస్ ఎంపీలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంపై పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకు రావాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బి.నరిసింహ మాదిగ, అజిత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భేతిసుభాష్‌రెడ్డి, కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్ పరిదిధిలోని గోకుల్‌నగర్‌లో సిడీపి నిధులతో రూ.79 లక్షల వ్యయంతో సీసీరోడ్డు డ్రైనేజీ పైపులైన్ పనులకు ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పోరేటర్ పన్నాల దేవవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. చాణక్యపురి, అయ్యప్ప దేవాలయం నుంచి మెహార్ అపార్ట్‌మెంట్ వరకు సిసి రోడ్డు, సీవరేజ్ పైపు లైన్ పనులకు వారు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, బద్దం భాస్కర్ రెడ్డి, పల్ల కిరణ్ కుమార్, తండా వాసుదేవ్ గౌడ్, శైలేష్ రెడ్డి, శ్రీతల విజయ్‌కుమార్, పాండు, నాగారం బాబు, చిన్న దుర్గయ్య, రాపోలు సతీష్, మారుతి కుమార్, మాధవి, కోటేశ్వరి, నిర్మల,

## సిఎం జగన్మోహాన్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



వెంగళరావు నగర్‌లో ఏపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసన అరెస్టును నిరసిస్తూ సిఎం జగన్మోహాన్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న టీడిపి నాయకులు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ వెంగళరావు నగర్ చౌరస్తాలో స్థానిక టిడిపి నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మధ్యలో ఉండే చంద్రబాబునాయుడుని జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు. చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డివిజన్ టిడిపి అధ్యక్షులు మల్లికార్జున్ నాయుడు, దొడ్లపనేని సతీష్, నారాయణ, చాగర్లముడి పృద్వికృష్ణ, ఆర్‌సి నాయుడు, దుర్గ, శ్రీకాంత్, సాయి, రమేస్, శ్రావణ్ కుమార్, శేషు, గారపాటి సతీస్, రాజు, శివాజి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజా పాదయాత్ర

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : బోరబండ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాదయాత్ర ఆదివారం ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.అశోక్ తెలిపారు. ఈ పాదయాత్రలో ఖైరతాబాద్, జూబ్లిహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయనతో పాటు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఉదయం 9గంటలకు బోరబండ బస్టాండ్ వద్ద సుశీల్ టవర్స్ నుంచి ప్రారంభం అయి రాజ్‌నగర్, మధురానగర్, భారత్ నగర్, ఎస్ఆర్‌టి నగర్ వరకు కొనసాగుతుందని తెలిపారు.

## సనత్‌నగర్ నియోజకవర్గం అభ్యర్థిగా టికెట్ కోసం దరఖాస్తు చేసిన దీపిక

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రస్తుతం మోండా డివిజన్ కార్పోరేటర్‌గా పనిచేస్తున్న కొంత దీపిక సనత్‌నగర్ నియోజకవర్గం అభ్యర్థిగా టికెట్ కోసం బిజెపి కార్యాలయంలో సుభాష్‌చంద్ర, ఆకుల విజయ, దాసరి మల్లేష్‌లకు దరఖాస్తును అందజేసినట్లు శనివారం కొంత దీపిక పేర్కొన్నారు.

**LOST PASSPORT**

I, NEETHA THAKUR D/o. Ajay Singh, R/o. 15-1-418, Feelkhana, Begum Bazar, Hyderabad, T.S.while shifting our residence from Begum Bazar to Feelkhana, I, lost my Original Passport bearing *No.N7739492* issued on 08-02-2016 along with other documents. A police complaint has been lodged in P.S. Begum Bazar. If any one found the said registered Deed, please return the same. Cont: Cell: **8639683991.**

## దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి



ప్రసంగిస్తున్న తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డ యాదయ్యమాదిగ

చిక్కడపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: రాష్ట్రంలో దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డ యాదయ్యమాదిగ డిమాండ్ చేశారు. వెంటనే లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేయాలన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గడ్డ యాదయ్య మాదిగ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా దళితబంధులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దళితుల ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 'దళితబంధు' పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, కాని రెండు సంవత్సరాల నుంచి ఈ పథకానికి నిధులను ప్రవేశపెట్టడం, నిధులను విడుదల చేసి లబ్ధిదారులను గుర్తించి, పంపిణీచేయడంలో విఫలం అయిందని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగరావు మాదిగ, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ, ఎంజెఎఫ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి.నతానియెలు, మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్, బంధు సొసైటీ అధ్యక్షుడు పి.వీరాస్వామి, తెలంగాణ అసోసియేషన్ ఎస్సీ,ఎస్టీ ఎంటర్‌ప్రైజస్ అధ్యక్షుడు ఎన్.బాబు, టిఎంఎస్ఎస్ అధ్యక్షుడు యాతాకుల శేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పద్మ, గువ్వల నర్సింహ, పొట్ట యాదమ్మ, నర్సింహ, ప్రశాంత్, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ చేయాలి : ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు



తమను పర్మినెంట్ చేయాలని చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : దశాబ్దాల తరబడి పని చేస్తున్న తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ సోమవారం మున్సిపాలిటీలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు నరేందర్‌రెడ్డి, మధురెడ్డి, జయప్రకాశ్, చందు తదితరులు మాట్లాడుతూ మూడు దశాబ్దాల తరబడి గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో పని చేస్తున్నామని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తూ, ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నామన్నారు. ఏనాటికైనా మమ్ములను పర్మినెంట్ ఉద్యోగులగా గుర్తిస్తారన్న ఆశతోనే తక్కువ జీతాలు తీసుకుంటూ పని చేస్తున్నామని వివరించారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వినతిపత్రంను చూసిన ఎంపి రంజిత్‌రెడ్డి స్పందిస్తూ మీ న్యాయమైన డిమాండ్‌ను మున్సిపల్ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని హామీనిచ్చారు. ఎంపి స్పందన పట్ల ఉద్యోగులంతా ఆనందం వ్యక్తం చేశారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించిన మంత్రి తలసాని



సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 9, ప్రభాత వార్త : అమీర్‌పేట డివిజన్‌కు చెందిన ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ నాయకులను శనివారం మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్ పరా మర్శించారు. బిజెఆర్ నగర్‌కు చెందిన కట్టా బలరాం, చైన్‌సింగ్‌లు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి మెరుగైన చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ బలరాం, చైన్‌సింగ్‌ల నివాసాలకు వెళ్ళి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, సంతోష్, సుమిత్‌సింగ్, వనం శ్రీనివాస్, ప్రవీణ్‌రెడ్డి, ఉమానాథ్‌గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఉచిత వైద్య పరీక్షలు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : పేదలకు మెరుగైనా వైద్య సేవలు అందించేందుకు గాను ప్రతి నెల 9వ తేదీన నీలిమ 9 పేరుతో పిఆర్ నగర్‌లోని నీలిమ ఆసుపత్రి వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ శ్రీనువాస్ తెలిపారు. శనివారం పిఆర్‌నగర్‌లోని నీలిమ ఆసుపత్రి వద్ద గర్భినీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పేద గర్భినీలకు ప్రతి నెల 9వ తేదీన ఉచిత వైద్య శిభిరం ఏర్పాట్లు చేస్తున్నామని ఎంతో మంది మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటు న్నారని తెలిపారు. గర్బినీలకు ఉచితంగా వైద్య పరిక్షలు నిర్వహించి అవసరమయిన వారికి ఉచితంగా మందులను కూడా అందజేస్తున్నామని ఆమె పేర్కొ న్నారు. డాక్టర్ శ్రీనువాస్‌తో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం

ధర్నాచౌక్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధినేత అయిన చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయటం అప్రజాస్వామికమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్‌లు ఆరోపించారు. శనివారం చంద్రబాబునాయుడి అరెస్ట్‌ను నిరసిస్తూ తెదేపా తెలంగాణ రాష్ట్ర అధిష్ఠానం ఇచ్చిన పిలుపులో భాగంగా ఇందిరాపార్కు చౌరస్తాలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిల్డర్ ప్రవీణ్, శ్రీకాంత్ ముదిరాజ్, టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.కే.బోస్, ఆర్.భాస్కర్, మధుసూదన్, నల్లా అనిల్, అశోక్, ప్రదీప్‌గౌడ్, భానుప్రకాష్, సుధాకర్, సత్యనారాయణ, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో ప్రబంధ సేవాకాలము

చిక్కడపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలలో భాగంగా శనివారం ప్రబంధ సేవాకాలము కార్యక్రమం జరిగింది. ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగాయి. 11వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉట్లుకొట్టు మహోత్సవం, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమం జరిగింది. కాగా 10న ప్రబంధ సేవాకాలము, రాత్రి 7 గంటలకు ఆరగింపు, తీర్థప్రసాద గోష్ఠి ఉంటుందని, 11న ప్రబంధ సేవా కాము, రాత్రి 7 గంటలకు ఆరగింపు, శాత్తుమొర, తీర్థప్రసాద గోష్ఠి ఉంటుందని వివరించారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాస్తారోకో



రాస్తారోకోలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జెఎన్‌టియూ సర్కిల్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద రోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ముంబై జాతీయ రహదారిపై కొంతసేపు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకురాలు ఉప్పల పద్మా చౌదరి, చిలుకూరి హరిచంద్, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, విజయ ముదిరాజ్, రమాదేవి, ఉమ, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్, శేఖర్, గోపికృష్ణ, కిషోర్, మహేష్, సాయి, సురేష్, హరి, కోటి, శ్యామ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న భరత్‌గౌడ్

చిక్కడపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని బిజెవైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ గుండగొని భరత్‌గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ ఆశీర్వాదంతో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని భరత్‌గౌడ్ వివరించారు. ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలే తన సమస్యలుగా భావించి ముందుకు సాగుతానని అన్నారు. డాక్టర్ కె.లక్ష్మణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, బిజెపి నేతలు కిరణ్‌కుమార్, పాల్గొన్నారు.

## కాళోజి సేవలు చిరస్మరణీయం : వంశీకృష్ణారెడ్డి



కాళోజి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న వంశీకృష్ణారెడ్డి

జీడిమెట్ల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : తెలంగాణ వైతాళిక కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా అపురూపకాలనీలోని టివిఆర్ మోడల్ హైస్కూల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన కలంతో అక్షర సేద్యం చేస్తూ నాటి నిజాం నిరంకుశ పాలనపై తూపాకులు చేయలేని పనిని తన కలంతో చేశారన్నారు. సిరాచుక్కలను ఆయుధాలు చేసి నిప్పుల్లాంటి రచనలు సాగిస్తూ యువతను ప్రత్యక్ష ఉద్యమం వైపు నడిపించారన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ కొటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ రవిచంద్రరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**BEFORE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT HYDERABAD S.A.NO. 283 OF 2017**

Between:
M/s. Sri Sai Vijaya Raghava Traders Rep by Proprietor, Kolli Venku Reddy.
...Applicant
AND
1. The Authorized Officer, Bank of Baroda and another
...Respondents

To
2. R.Krishna Veni W/o. R.Srinivas Goud, age 48 years, Occ: Business R/o. H.No.1-6-212/65/48, West MCH Colony, Parsigutta, Secunderabad-500061.

Please take Notice that the above S.A. 283/17 is filed by applicant as against you before Debts Recovery Tribunal-II, Hyderabad, and the Hon'ble Tribunal directed to serve notice to you, and the same is posted for your appearance on 20-10-2023 at 10.30 AM in the above mentioned court and if you do not appear on that day i.e., 20-10-2023 the matter will be decided on merits. Hence this notice.

(BY ORDER OF THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD)

PSN.RAVINDRA
Advocate
#203, Ashoka Chambers, Opp: New MLA Quarters, Adarsh Nagar, Hyderabad.
Ph: 040-66833764, 9848885418.

**IN THE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DIST. AT : KUSHAIGUDA O.S.NO. 198 OF 2023**

Between:
1. Manda Swarna Latha and others
...Plaintiff
AND
The Tahsildhar, Malkajgiri Mandal
2. All concerned
...Defendants

To,
All Concerned
Please take notice that, the above named Plaintiffs filed the above case seeking declaration of legal heirs one late Sri. P.Lakshmaiah & Smt. Late. P. Saraswathi who died interstate on 12-07-1995 & 09-09-2004 respectively in the above court the case is posted to 05-10-2023 for your appearance hence if you have any objection or claim you may appear before the above said court at 10.30 a.m. on the above mentioned date in person or through your advocate, failing which the matter will be decided in Exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)

Sd/- L.V.Ramana Rao,
Advocate for Plaintiff
Office : Flat No. 305, SVS Residency, Mylargadda, Secunderabad-500061.
Cell : 9848288542

**IN THE COURT OF THE HON'BLE XXVII ADDITIONAL CHIEF JUDGE AT: SECUNDRABAD I.A. NO.117 OF 2023 IN O.S. NO. 19 OF 2023**

BETWEEN
G. Mallamma and another
...PETITIONERS/PLAINTIFFS
And
1. B. Narsing Rao
2. B. Sathyam
3. B. Jyothi
...RESPONDENTS/DEFENDANTS

NOTICE / SUMMONS TO THE RESPONDENT / DEFENDANTS NO 3

To
**B. Jyothi W/o Manoj Kumar,** Aged About 30 years, Occ; House Wife, R/o 1-11-94/3/2, Bombay Halwa Compound, Shyamlal Building, Begumpet, HYD.
.....Respondent/Defendants No. 3

Whereas the above-named plaintiffs/petitioners instituted a suit for the Partition and separate possession and meanwhile the Petitioners/Plaintiffs filed Interlocutory Application for Temporary Injunction restraining the respondents/Defendants herein from alienating the petition schedule properties A and B to any other third parties Vide IA No 117 of 2023 and same is stand posted to 15.09.2023, You are hereby summoned to appear before this Hon'ble Court on 15.09.2023 at 10:30 in person or through Advocate/ pleader to answer the questions to the same. Failing which this Hon'ble court will proceed with the matter as per the Law. **"A" SUIT SCHEDULE PROPERTY** All that the residential plot No. 19 A, House Bearing No. 1-11-94/3/2, admeasuring extent 200 sq. yds situated at Begumpet paigh. Ward-Block-1, Secundrabad, Hyderabad District, bounded by; **NORTH** : Neighbors House. **SOUTH** : 30 Feet wide Road. **EAST** : Neighbors House. **WEST** : 30 Feet wide Road. **"B" SUIT SCHEDULE PROPERTY** All that the shop Bearing No. 1-8-30/5/4, admeasuring extent 437.330 sq. yds situated at Opp: Kims Hospital, Minister Roads, Secundrabad, Hyderabad District, bounded by; **NORTH** : 23 Feet wide Road. **SOUTH** : Neighbors Shop. **EAST** : Neighbors Shop. **WEST** : 20 Feet wide Road.

// By order of the Hon'ble Court//

B. BALRAJU
P. RAJENDAR
ADVOCATES,
Flat No 202, Ho. No. 16-2-705/20, Near Mumtaz College, Beside Canara Bank, Professor's Colony, Malakpet, Hyderabad. 500036.
Mobile: +91 9848286708, 9848286708

**IN THE COURT OF THE III SENIOR CVIL JUDGE, R.R.DISTRICT AT L.B.NAGAR O.S.NO. 127 OF 2022**

BETWEEN:
Mohammed Hamed Rizwan & OTHERS
... Plaintiffs
AND
Nawab Mohammed Waris Uddin Khan & amp; ANOTHER

TO,
1. Nawab Mohammed Waris Uddin Khan S/o Late Nawab Moin Ud Dowla Bahadur Amir-E Paigh H.NO.8-2-686/16/D/2, Banjara Hills, Hyderabad TS 500034
2. Nawab Mohd Naseeruddin Khan S/o Nawab Mohd Badaruddin Khan, H.No.1-8-506/55, New Prakash Nagar, Begumpert, Hyderabad.
... Defendants

Take notice that the above named Plaintiffs have filed the above suit against you no.1 and 2 to seeking specific performance of agreement of sale to execute sale deed infavour of my clients in respect suit schedule of property i.e. non agricultural land in Sy.no.145/A, admeasuring Acs.10-26 guntas situated at Balapur Village and Mandal, Ranga Reddy District and the same are posted on **16-10-2023 at 10.30 A.M.** for appearance. If you fail to appear before the Hon'ble Court on the said date, either by person or through Advocate, the matter will be decided exparte.

//BY ORDER OF THE COURT//

Mr.G.SREENATH
ADVOCATE
Flat no.203, Aishwaraya Manor, Cosmopolitan colony, Mansoorabad, L.B.Nagar, Hyderabad.
Siri.gandla@gmail.com
Cell No. 9848035534

## మంత్రి కేటీఆర్‌తో బండారి లక్ష్మారెడ్డి భేటి


మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో కమర్షియల్‌జోన్‌లో ఉన్న ప్రాంతాలను రెసిడెన్షియల్‌జోన్‌లో మార్పు చేయడంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శనివారం మంత్రికేటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలు గతంలో కమర్షియల్ జోన్‌లో ఉన్నాయని, దీంతో ప్రభుత్వంతో చర్చించి రెసిడెన్షియల్ జోన్‌లోకి మార్పు చేసినట్లు తెలిపారు. ఉప్పల్‌భగాయత్ పరిధిలోని పలుప్రాంతాలు ఇకనుంచి రెసిడెన్షియల్ జోన్‌లో మార్చినట్లు తెలిపారు. అదే విధంగా ఉప్పల్‌లో బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ విజయానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో గడప, గడపకు కాంగ్రెస్ ర్యాలీ


గడప, గడపకు భాగంగా పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

**ఉప్పల్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని పలువురు కాంగ్రెస్‌నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు రామంతాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎం.పరమేశ్వర్‌రెడ్డి, టిపిసిసి ప్రతినిధులు మేకల శివారెడ్డి, తౌఫిక్, సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, కంది ఆగిరెడ్డి, బోరంపేట కృష్ణ, రఘపతిరెడ్డి, తవిడబోయిన గిరిబాబు, సర్వి మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిఎం కెసిఆర్ కుటుంబం బంగారు తెలంగాణ పేరుతో దోచుకుంటుందని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మురళీ, లుకాస్, లింగంపల్లి రామకృష్ణ, అమరేశ్వరి, శ్రవణ్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రఫీక్, ప్రకాష్‌రెడ్డి, బాలరాజు, జైనవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయం : కార్పొరేటర్ శ్రావణ్


పాడైన బోరుకు మరమ్మతు చేయిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్..

**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని 140 డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి, మహంకాళి అమ్మవారి దేవాలయంవద్ద రూ. 1లక్ష నిధులతో పాడైన పాత బోరును మరమ్మతు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానన్నారు. ప్రజలు సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. డివిజన్ అభివృద్ధికి 24గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయ్‌కుమార్, శ్రీకాంత్, సునీల్, శివానంద్, రవి, సుగుణమ్మ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశమిస్తే గెలిచి చూపిస్తా : కొత్తకాపు



దరఖాస్తు అందజేస్తున్న కొత్తకాపు రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** రాబోయే శాసనసభ ఎన్నికల్లో మలక్‌పేట నుంచి బిజెపి తరపున పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి శనివారం రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేశారు. సైదాబాద్ నుంచి భారీ ర్యాలీగా తరలివెళ్లి నాంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలక్‌పేట నుంచి తనకు అవకాశం కల్పిస్తే గెలిచి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల ఓటర్లతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని, అవకాశమిస్తే తాను తప్పకుండా గెలుస్తానని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి:బొల్లు


బొల్లు కిషన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న చౌకి రవికుమార్, మహ్మద్ షకీల్ తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ పేర్కొన్నారు. ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహ్మద్ షకీల్ నియమితులవ్వడంతో బొల్లు కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం షకీల్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలను కలుపుకుంటూ ప్రజాసమస్యలపై పోరాటంచేస్తూ, డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి ఛైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన డివిజన్ అధ్యక్షుల నియమాకం :** మలక్‌పేట నియోజకవర్గ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్‌కుమార్‌గౌడ్ నియామకపు ఉత్తర్వులను జారీ చేసారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా బొల్లు కిషన్, డివిజన్ అధ్యక్షుడిగా లింగాల శ్రీనివాస్‌గౌడ్, సైదాబాద్‌కు బి.చక్రపాణి, ఓల్డ్ మలక్‌పేటకు మహ్మద్ షకీల్, అక్బర్‌బాగ్‌కు మహేష్‌కుమార్, అజంపురకు రాహుల్‌సింగ్, చావుని డివిజన్ అధ్యక్షుడిగా నూర్ అహ్మద్ ఖాన్‌లు నియమితులైనట్లు తెలిపారు.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ పాలక మండలి


మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** చారిత్రక నేపథ్యం కలిగిన శ్రీ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయం పాలక మండలి ఛైర్మన్‌గా నియమితులైన నల్ల రఘుమారెడ్డి దేవాలయ ధర్మకర్తలతో కలిసి దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోగి అంజిరెడ్డి, ఛాతిరి మధుసాగర్, బీసుకుంట్ల సతీష్‌గౌడ్, మేక సురేందర్‌రెడ్డి, నాగరోని శ్రీనివాస్ యాదవ్, చీర తిరుమలేష్, కిరణ్ కుమార్ గుప్తా, యాదగిరి, సురేష్‌గౌడ్, శైలజ, గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రానిదే కీలక పాత్ర


సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రవదన్

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వానికి కీలకపాత్ర ఉన్నదని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రవదన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే నిధులపై రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎల్బీనగర్ కుషాల్ ఫోర్ట్ కన్వెన్షన్లో మేధావుల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాల పన్నుల వాటా 32 నుండి 43శాతానికి పెంచిందన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు పన్నుల వాటా రూపంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం రూ.1,60,000 కోట్లు ఇచ్చిందని, యూపీఏ హయాంలో 2004 నుండి 2014 వరకు తెలంగాణ ప్రాంతానికి రూ.45,169 కోట్లు ఉండగా అదనంగా 3.54 రెట్లు ఎక్కువగా పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు. బడ్జెట్ ఇతర రుణాలతో సహా కేంద్ర ప్రభుత్వ సంస్థలు తెలంగాణలోని పిఎస్‌యు, కార్పొరేషన్లకు రూ.9లక్షల 81వేల కోట్ల అప్పులు ఇచ్చిందని తెలిపారు. వివిధ వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద రూ.9లక్షల 26 వేల కోట్ల రుణాలను కేంద్రం ఇచ్చిందని తెలిపారు. తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మీద కేంద్ర ప్రభుత్వం రూ.1.50లక్ష కోట్లు ఖర్చు చేసిందన్నారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం వందల కిలోమీటర్ల నేషనల్ హైవే రోడ్ల నిర్మాణాలు చేపట్టిందన్నారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కటకం నర్సింగ్‌రావు, కొత్త రవీందర్‌గౌడ్, కళ్లెం నవజీవన్ రెడ్డి, డాక్టర్లు, లాయర్లు, రిటైర్డ్ ఎంప్లాయీస్, సీనియర్ సిటిజన్స్, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మల్కాజిగిరి ఇంఛార్జిగా రంపె చంద్రమౌళి నియామకం

**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ముదిరాజ్ అభ్యున్నతికి, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని మల్కాజిగిరి నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇన్‌చార్జిగా నియమితులైన రంపె చంద్రమౌళి పేర్కొన్నారు. సైనిక్‌పురిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్‌ముదిరాజ్, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కృపా సాగర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ముదిరాజ్ కులస్థులను ఒకే తాటిపై నడిపించి రాజకీయాల్లో, నామినేటెడ్ పోస్టుల్లో ముదిరాజ్ కులస్థులకు న్యాయం కల్పించాలన్నారు.

## ఆనంద్‌బాగ్ సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ఆనంద్‌బాగ్ పరిధిలోని ఆర్‌యూబి సమీపాన ఉండే సాయిబాబా ఆలయంలో హనుమాన్ చాలీస పారాయణం సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి సత్య పండిట్ పేర్కొన్నారు. హనుమాన్ చాలీస పారాయణం సందర్భంగా ఆలయంలో ఘంటసాల సత్యసాయి చేత ప్రత్యేక అలంకరణ, అర్చన, ప్రత్యేక పూజల అనంతరం హనుమాన్ పారాయణం జపించినట్లు పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలి : ఉప్పల

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** నాగోల్ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్ల సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలని, దైవచింతన కలిగి ఉంటే ప్రతిపనిలో విజయం సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సురేందర్ యాదవ్, నాగోల్ సుధాకర్‌చారి, బద్దం వస్పరి మల్లేష్‌కురుమ పాల్గొన్నారు.

## అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వాలి : అందెల

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములుయాదవ్ డిమాండ్ చేశారు. డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పథకాలను వివరిస్తూ శనివారం ఆర్కేపురం డివిజన్లోని పలు కాలనీలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ పాతబస్తీ నుంచి ఓ వర్గాన్ని తీసుకొచ్చి స్థానికులను మంత్రి సబిత మోసం చేస్తున్నారని విమర్శించారు. పాతబస్తీ తరహాలో మార్చేందుకు ఎంఐఎం ఓవైసీతో కలిసి ఓట్ల రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, ముంతా రాములు, వెంకట్‌రెడ్డి, సుదర్శన్, వెంకటేష్, మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## మార్గదర్శికాలనీలో కృష్ణాష్టమి వేడుకలు

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** ఆర్కేపురండివిజన్ మార్గదర్శి కాలనీలో శ్రీకృష్ణా జన్మాష్టామీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి ఉట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుమార్, రఘు, ఆదిత్య, మధు, సతీష్, లక్కీ, శివ, సందీప్ పాల్గొన్నారు.

## ఉప్పల్ బిజెపి అభ్యర్థిగా బల్వంతాచారి దరఖాస్తు

**ఉప్పల్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** ఉప్పల్ బిజెపి అభ్యర్థిగా బిజెపి సీనియర్ నేత యు.బల్వంతాచారి దరఖాస్తు చేశారు. ఉప్పల్‌నుంచి పార్టీ నేతలతో వెళ్లి దరఖాస్తు సమర్పించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ అధిష్టానానికి టిక్కెట్ కోసం దరఖాస్తు సమర్పించారు. అనంతరం సాయికిరణ్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. తనకు టిక్కెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బుర్ర రాజేశ్వర్, శ్రీనివాస్, మల్లేష్‌చారి, ప్రశాంత్‌కుమార్, లక్ష్మణ్, పవన్‌కుమార్; శ్రీధర్, భవానీ, శంకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా జక్కిడి ప్రభాకర్‌రెడ్డి దరఖాస్తు


పార్టీ కార్యాలయంలో దరఖాస్తును అందజేస్తున్న జక్కిడి

**వనస్థలిపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి సీనియర్ నాకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి దరఖాస్తు చేసారు. జక్కిడి ప్రస్తుతం సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్‌గా కొనసాగుతున్నారు. 30 సంవత్సరాలుగా పార్టీలో వివిధ పదవులలో కొనసా గారు. బిజెపికి కట్టుబడి సిద్ధాంతపరంగా నియమనిబద్ధతతో క్రియాశీలకార్యకర్తగా పార్టీకి పని చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా వనస్థలిపురం ఇంచార్జిగా పని చేసానన్నారు. పార్టీ బి ఫామ్ ఇస్తే ఎల్‌బినగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తానని సీనియర్ నాయకుల సమక్షంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చా సెక్రటరీ పంగ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అమృత కలష్ యాత్ర

**సైదాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** ఆజాది కా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి దేశంలోని ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించాలన్న ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు లింగోజిగూడ డివిజన్ బృందావన్ కాలనీలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఇంటింటికి తిరుగుతూ అమృత కలశంతో మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ యుద్ధ స్మారకం సమీపంలో అమృత వాటికను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్, ప్రవీణ్‌గౌడ్, కృష్ణంరాజు, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన : కార్పొరేటర్ సునిత


పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునిత తదితరులు

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్‌లో 38 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న పైప్ లైన్, బాక్స్ పనులకు కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ స్థానిక నాయకులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న అపరిష్కృత పనులను పూర్తి చేస్తున్నామని, డివిజన్‌లో ఏవైన సమస్యలు ఉంటే తనకు నేరుగా తెలియజేయాలని వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మేకల రాముయాదవ్, ఇన్‌స్పెక్టర్ నరేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే పట్టించుకునే నాధుడే లేడు : జక్కిడి

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** డివిజన్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా చైతన్య పాదయాత్ర చైతన్యపురి డివిజన్ కాలనీలలో నిర్వహించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జక్కిడి మాట్లాడుతూ వికాస్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యతో ప్రజకు ఇబ్బంది పడుతున్నారన్నారు. చిన్నపాటి వర్షాలకే మున్సిపల్‌కాలనీ, వికాస్‌నగర్ ముంపుకు గురవుతున్నాయన్నారు. డివిజన్‌లో గంజాయి సేవించిన యువకులు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అభివృద్ధి అని ఉత్త మాటలు చెప్పిన సుధీర్‌రెడ్డిని, ఈ అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదింపి తాము సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, ఎరమల రాంరెడ్డి, యశ్వంత్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, పృథ్వీరాజ్, శ్యామల్ రెడ్డి, అక్రమ్ పాల్గొన్నారు.

## ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఏసిపి


ఎసిపికి పుష్పగుచ్ఛాలను అందజేస్తున్న రఘునందన్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మలక్‌పేట ఎసిపి శ్యాంసుందర్, మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో మైత్రి, పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న గణేష్ నవరాత్రి, మిలాద్ ఉన్ నబి ఉత్సవాలను శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవడానికి మైత్రి, పీస్ కమిటీ సభ్యులు అందిస్తున్న సహాయ సహకారాలు ఎనలేనివని పేర్కొన్నారు. ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఐ జయరాం, ఎస్ఐ జయంత్, మైత్రి కన్వీనర్ లింగాల శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు చల్లూరి రఘునందన్‌రెడ్డి, విజయ్‌రాఠి, గౌర శశిధర్, పవన్, ప్రవీణ్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన సామ సుందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా 2వసారి తనకు అవకాశం కల్పించడంతో యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా మంత్రి కెటిఆర్‌ను కలిసారు. అనంతరం సుందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందన్నారు. పనిచేసే నాయకులను, ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకోరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న తదితరులు పాల్గొన్నారు.


ఈస్ట్ జోన్ ఓ.యూ డివిజన్ ఏసీపీ సైదయ్యను బీఆర్ఎస్ నగర నాయకులు ర్యాల రాజేందర్‌యాదవ్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.
(ప్రభాతవార్త, తార్నాక)

## మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై విష ప్రచారం చేస్తే సహించేది లేదు : అరవింద్‌శర్మ


సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్‌శర్మ తదితరులు

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** మంత్రి సబితాఇంద్రారెడ్డిపై అబద్ధపు విషప్రచారాలు చేస్తే సహించేది లేదని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మూరుకుంట్ల అరవింద్‌శర్మ హెచ్చరించారు. భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా సరూర్‌నగర్, ఆర్కేపురం పాదయాత్రలో టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కిగౌడ్ మంత్రి సబితాఇంద్రారెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆర్కేపురంలో పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవగాహన లేకుండా మధుయాష్కి ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. కోట్లాది నిధులతో మహేశ్వరం నియోజకవర్గంలో అర్బన్ డెవలప్‌మెంట్, పార్కులు, మెడికల్ కాలేజ్, డిగ్రీ కళాశాలలు, మోడల్, గురుకుల పాఠశాలలు, ఐటీ, ఫార్మసిటీ లాంటి పెద్ద కంపెనీలను ఏర్పాటుచేసి వేలాది మందికి మంత్రి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి జరుగుతుంటే అది చూసి ఓర్వలేక కాంగ్రెస్, బిజెపి నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, దుబ్బాక శేఖర్, గొడుగు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రామాచారి, కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వల్లూరి రమేష్, పాషా పాల్గొన్నారు.

## అధిక ధరలకు వ్యతిరేకంగా సిపిఎం ధర్నా

**ఉప్పల్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** దేశంలో నిత్యావసర ధరల పెంపునకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.వినోద, పార్టీ నేత జె.వెంకన్న మాట్లాడుతూ ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, దీనికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆందోళన తీవ్రతరం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు పద్మ, సుగుణమ్మ, దివ్య వెంకటేష్, జోసెప్, జంగయ్య, ఎల్లయ్య, నరసింహా, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి ధర్నా

**ఉప్పల్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఉప్పల్ చౌరస్తాలో టిడిపి ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు ధర్నా నిర్వహించారు. టిడిపి పార్లమెంట్ ఇంఛార్జీ కందికంటి అశోక్ కుమార్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టిజికె మూర్తి, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు తిక్క ప్రకాష్, పార్లమెంట్ కార్యదర్శి గడ్డమీది రాములు, కనకమేడల రాంబాబు, దూడల సాంబమూర్తి, రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మల, కల్లూరి వేణు, డాన్ బిక్షపతి, కె.గిరిబాబు, డా.అశోక్, శ్రీరాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ టిడిపి నేత చంద్రబాబును అరెస్ట్ చేయడం సబబు కాదన్నారు. సిఎం జగన్ పాలనలో అరాచకాలు పెరిగిపోయాయని, దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## సమాజానికి తమ వంతు సేవలు : గోవర్ధన్‌రెడ్డి


గోవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న రాజశేఖర్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** సమాజానికి తమ వంతు సేవలు అందిస్తామని ప్రముఖ సంఘ సేవకులు బొక్క గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లో జరిగిన కార్యక్రమంలో నాయకులు దండెం రాజశేఖర్‌రెడ్డి, రాములు, శాలివాహననగర్ హనుమాన్ దేవాలయ ఛైర్మన్ దొంతుల మాణిక్‌రెడ్డి గోవర్ధన్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా సన్మానించి మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి పాటుపడుతూ విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**ఉప్పల్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామంతాపూర్‌లో వాగ్దేవి డిగ్రీ కళాశాలను ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలని, నాణ్యమైన విద్యాబోధనతోపాటు, వారికి అన్ని విధాలుగా చేయూత అందించాలని సూచించారు. వాగ్దేవి డిగ్రీ కళాశాల ఛైర్మన్ ఆర్.సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే కళాశాల వృత్తిలో ఉన్నామని, మరింత మంది విద్యను అందించేందుకు కొత్తగా కళాశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ ఆర్.గోవిందరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, భాస్కర్‌రెడ్డి, ఎం.డి.ముస్తాక్, తుంగబాలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఛైర్మన్‌గా మోంగ్యానాయక్


మోంగ్యానాయక్‌కు నియామక ఉత్తర్వులను అందజేస్తున్న రంగారెడ్డి

**తుర్కయాంజాల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** అబ్దుల్లాపూర్‌మెట్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఛైర్మన్‌గా రామావత్ మోంగ్యానాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా మోంగ్యానాయక్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేసి వచ్చే ఎన్నికలలో పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలను సన్నద్ధం చేస్తామన్నారు. తనకు తనపై నమ్మకంతో పదవి అప్పగించిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి, డా. బెల్లయ్య నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, నాయకులు గోపాల్‌రెడ్డి, మంగ్లానాయక్, నాయకులు ప్రభాకర్, రమావత్ భాషా, డాక్టర్ రాగ్యానాయక్, శ్రీశైలం, సబావత్ దేశ్యానాయక్, సబావత్ దస్రునాయక్, మునవత్ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.